సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని – ఎ.రవిందర్.

# సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని

ధ్యాన జీవితం – ధ్యానం లేని జీవితం. భౌతిక జీవితంలో సగటు మనిషికి ధ్యానం చేయడు.ఆధ్యాత్మిక జీవితంలో మనిషి ధ్యానం చేస్తాడు. మనల్ని మనం తెలుసుకోవడానికి తెలుసుకోవడానిక చేసే ధ్యానంతో వచ్చే ఆత్మజ్ఞానం అతి గొప్పదే.మనిషి అంతిమ ధ్యేయం ఆత్మజ్ఞానం,బ్రహ్మజ్ఞానమే కావచ్చు.కాని................

ధ్యానం అనేది కార్బైడ్‌తో మామిడి,అరటిపండ్లను మగ్గపెట్టడం లాంటిది.ఒక గొప్ప ఆధ్మాత్మిక వేత్త చెప్పిన లెక్క ప్రకారం భూమి మీద మనిషి ఎత్తే జన్మలు 5000, సగటున వీటిల్లో 2500 మగ,2500 ఆడ. కొన్ని జన్మలు స్థూలానికి రాకుండానే పుట్టకముందు,గర్భంలో,బాల్యంలో ముగిసిపోవచ్చు.

భూమ్మీద 5000 మనిషి జన్మలో ఒక్క వ్యాఖ్యంలో ఒక జన్మలోని మామిడిచెట్టు లాంటిది.లేదా మామిడి పండు లాంటిది.మామిడి విత్తనంగా మొదలై మొక్కగా ఎదిగి పుష్పించి కాయలు కాచి పండ్లు ఇస్తుంది విత్తనంగా ,పెంకుగా ఉన్నది నిర్గుణ బ్రహ్మ స్థితి అనుకుందాం.మహా బోరుగా ఉన్న ఆ స్థితినుండి బయటపడే అది సగుణ బ్రహ్మగా,(జీవాత్మ–విశ్వం,చైతన్యం–శక్తి)మార్పుచెందుతుంది.

సకలం నిబిడీకృతమై ఉన్న ఆ ఆది దైవత్వ స్థితి అత్యున్నత మహోన్నతమైనదే కావచ్చు....
కాని సకల విశ్వాలలోని జీవితాలు, మహోన్నత విశ్వరూపం,ఒక్కో గ్రహంపైఉండే పర్వతాలు,ఉప్పొంగే జలరాశులు,ఆగాధ సముద్రాలు,అడవులు,పుష్పాలు,సకల పకృతి అందాలు, సకల కోట్ల జీవితాలు, ఆనందాలు,దుఃఖాలు,ప్రేమలు, వీటన్నింటికి విలువ కట్టగలరా?

అనుకోకుండా ఏదైనా సంభవించి ఉదా భూమిమీదే అందరు ఒక్క క్షణం బుద్ధుళ్ళు అయిపోయారనుకుందాం. అంతా కలిసి అత్యున్నత తలాలకు,ఇంకా పైకి 6వ తలానికి , అక్కడి అపార సుఖాలకు బోర్‌కొట్టి చివరగా ఆది నిర్గుణ స్థితికి చేరుకున్నామనుకుందాం.అంతిమంగా సాధించేదేమిటి?

ఒక చినుకుగా మొదలైన వర్షపు నీటి బోట్టు కొండాకోనల్లో , ఆకు కొమ్మల్లో,అన్ని జీవరాశుల జీవనంలో కొనసాగుతూ(జీవితం–సగుణ బ్రహ్మ),చివరకు సముద్రంలోలో కలియడమే(ఆధి స్థితి– నిర్గుణ బ్రహ్మ) సంపూర్ణ వలయం.కొండ చరియ మీద పడ్డ ఆ వర్షపు చినుకు తన జీవిత కాలంలో ఎన్నెన్నో అనుభవాలను మోసుకుంటూ , పరిపూర్ణంగా అనుభవిస్తూ చివరకు పిల్లకాలువలో , నదిలో,సముద్రంలో కలియడమే ఈ వృత్తంలో జరిగే స్టోరి.

ఈ సంపూర్ణ సారాన్ని అనుభవించకుండా తన జీవితం మద్యలోనే ఆ వర్షపు చినుకు ధ్యానం చేసి తనను గురించి తాను తెలుసుకుని ఆత్మజ్ఞానం పొందింది అనుకుందాం.ఏం జరుగుతుంది? తన ఉనికే అవాస్తవమనే జ్ఞానం ముందు అది పొందుతుంది.తాను హైడ్రోజన్,ఆక్సిజన్ కణాలతో ఏర్పడ్డ స్థితి మాత్రమే తానని,వాస్తవానికి తాను లేననే ఆత్మజ్ఞానం పొందుతుంది(ఈ మద్య వచ్చిన అర్జున్‌రెడ్డి సినిమాలో ఒక డైలాగ్ – ఏవిషయమైన డీప్‌గా లోపలికి వెళ్ళామంటే అక్కడ ఉండేది జీరో అని,లేదా ఫోటోషాపు సాఫ్టవేర్‌లో ఒక ఇమేజ్‌ని డీప్ జూమ్ చేసామంటే అక్కడ ఇమేజ్ మాయమై, కేవలం కొన్ని రంగుల పిక్సల్స్ కనపడుతాయి.ఆ పిక్సల్‌ను కూడా జామ్‌చేస్తే కనపడేది శూన్యం –అంటే నిర్గుణ బ్రహ్మ స్థితి లాంటిది)

ధ్యానం మహోన్నమైనదే కాని అది మరో కోణంలో కార్బైడ్ కెమికల్ లాంటిది.ఒక జీవి సహజంగా ఎన్నో జన్మలు ఎత్తి ఎన్నో జీవితసారాలను అనుభవించాల్సి ఉన్నదాన్ని కృత్రిమంగా దాని జీవపరిణామ ప్రకియను వేగిరపరుస్తుంది.చెట్టుమీదే సహజంగా పండాల్సిన మామిడిపండును,కాయగా

సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని – ఎ.రవిందర్.

ఉన్నప్పుడే తెంపి కార్బైడ్ కెమికల్‌తో కృత్రిమంగా మగ్గపెట్టడం లాంటిది.మరో నెల తరువాత సహజంగా పండాల్సిన మామిడి పండును కార్బైడ్ కెమికల్‌తో గదిలో ఉంచి రెండు మూడు రోజుల్లో పండబెట్టడం లాంటిదే.ధ్యానం ఎంత మహోన్నతమైన కూడా , ధ్యానం కున్న మరో కోణం కార్బైడ్ కెమికల్ లాంటిదే.

ఈ భూమిమీద సహజంగా ఉండే 92 మూలకపు అణువుల్లో అతి బరువైనది యురేనియం.దాని అణుభారానికి అది ఎక్కువకాలం ఉండకుండా నిరంతరం విచ్చిన్నం అవుతుంది.యురేనియం లాంటి మరి కొన్ని ఇతర రేడియో అక్టివిటి అణువులు కూడా ఇలా నిరంతరం విచ్చిన్నం అవుతు వాటి అణు స్వరూపం మార్చుకుంటూ వస్తూ చివరకు 82వ మూలకమైన సీసంగా నిలకడపొందుతాయి.యురేనియంలో సగం సీసంగా మారడానికి పట్టే కాలం 450 కోట్ల సంవత్సరాలు.(అర్ధాయువు హాఫ్ లైఫ్ టైం)

ఇది సహజమైన రేడియో ఆక్టివిటి అణువు కథ.ఇది మరో రకంగా ఒక జీవి జన్మల పర్యాంతం 5000 జన్మలపాటు జరిగే జీవిత కథ.యురేనియం అణువు 450 కోట్ల సంవత్సరాల సహజ పరిణామ క్రియలో చివరకు నిలకడైన సీసంగా తధ్యంగా మారుతుంది.ఈ పరిణామ ప్రక్రియను విశ్వం మొత్తం మీద వేగిర పరిస్తే అదనంగా సాధించేదేముంది? భూమ్మీద,  సకల విశ్వాలలోని అన్ని జీవాలకు తక్షణం ఆత్మజ్ఞానం,బ్రహ్మ జ్ఞానం వస్తే ఏం జరుగుతుంది?జీవితం మాయమై, సీసం మాదిరిగా చివరకు నిలకడైన ఆది దైవపు–సకలం కల్గి ఉన్న సింగ్యులారిటి నిర్గుణ స్థితికి చేరుకుంటుంది.

పదార్ధాన్ని చూసిన విశ్వాన్ని చూసిన కొన్ని అతి సహజమైన సాధృశ్యాలు కనపడుతాయి. దూరాలు చూద్దాం.ఒక మెట్రో సిటిలో ఏయిర్‌పోర్ట్ ఉన్న చుట్టుపక్కల రేడియస్‌లో 100 కిలోమీటర్లలోపు మరో ఏయిర్‌పోర్ట్  నెలకొనడానికి సహజంగా అవకాశం లేదు.అలాగే  భూమి చుట్టు తిరిగే ఉపగ్రహం చంద్రుడు భూమికి ఒకటిన్నర సెకన్ కాంతి సంవత్సరం దూరంలోనే ఎందుకున్నాడు,మరి దగ్గరగా ఎందుకు లేడు అంటే అంటే దానికో విశ్వనియమం ఉన్నది.ఒక ప్రధాన ద్రవ్యరాశి లేదా గ్రహం చుట్టు ఉన్న ఏ ఇతర ఉపగ్రహమైనకూడా ప్రధాన గ్రహంలోని వ్యాసార్ధానికి ఒకటిన్నర రెట్ల దూరంలో మాత్రమే ఉండాలి,అంతకంటే దగ్గరగా ఉంటే అది ఉపగ్రహంగా ఉనికిలో ఉండకుండా విచిన్నమయిపోయి శకలాలుగా మారిపోతుంది. విశ్వంలో ఉండే గ్రహాలు,ఉపగ్రహాలకు ఉండే సార్వాత్రిక నియమం ఇది. ఒక విశ్వంలో ఉండే అనేక నక్షత్రాలు వాటి ద్రవ్యరాశి అనులోమానుపాతంలో ఆయా నియమిత దూరాల స్థాయిలో తిరుగు తున్నాయి.

అలాగే సూర్యుడో మరో బ్రహ్మండమైన నక్షత్రానికి కూడా తనలో ఉన్న ఆపారమైన స్వయం ప్రకాశ మైన శక్తులను కొల్పోయో చీకటిలో మగ్గే ఒక రోజు వస్తుంది.మన సూర్యునికి మరో 500 కోట్ల  సంవత్స రాలకు ఆ స్థితి వస్తుంది.ఈలోపు ఆయా నక్షత్రాలనుండి బయలుపడ్డ శక్తి ఎక్కడికి నశించకుండా విశ్వంలోనే చక్కర్లు కొడుతుంది.బ్రహ్మండమైన నక్షత్రాలు నశించినపుడు అవి కృష్ణబిలాలు –బ్లాక్ హోల్స్‌గా మారి పోతుంటాయి.నక్షత్రాలు అలాగే అనేక కోట్ల నక్షత్రాలు కల మరొక విశ్వాలు మరి దూరం దూరం జరిగి అనంత దూరాలకు వెళ్ళకుండా విశ్వపు సహజ దూరాల వ్యవస్థను ఈ బ్లాక్‌హోల్స్ బ్యాలెన్స్ చేస్తుంటాయి. పదార్ధం శక్తి రెండు ఒక్కటే,వాటని సృష్టించలేము,నాశనం చేయలేం.కాకపోతే రూపాంతరం చెందించవచ్చు .సూర్యునిలో , లేదా ఒక నక్షత్రంలో వెలువడ్డ కిరణం ఒక జీవితం.

ఒక కిరణానికి దాని జీవిత గమ్యం,దాని అనుభవాలు,అంతిమంగా శక్తి మార్పిడి చెంది ఏదో ఒక రూపంలో తిరిగి సూర్యునిలోనే కలిసే రోజూ వస్తుంది.ఈలోపు ఆ కిరణం వెలుతురుగా,వేడిగా,

సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని – ఎ.రవిందర్.

వెచ్చదనంగా,ఇంద్ర ధనస్సుగా ఎన్ని జీవితానుభవాలని పొందాల్సి ఉన్నది?ఆ కిరణానికి ధ్యాన్నాన్ని నేర్పించి ,దాని జీవిత అనుభవపరంపర పూర్తికాకుండానే తిరిగి ఆదిదైవం–నిర్గుణ స్థితి ఐన సూర్యునిలోనే దాన్ని తొసేస్తే ఏం లాభం.

సముద్రంలో వెలువడి భూమ్మీద పడ్డ నీటి బొట్టు ఒక జీవితం.సముద్రంలో ఆవిరైన ఒక నీటిబొట్టు భూమ్మీద పడి సకల జీవితసారాలను అనుభవించి తిరిగి ఏదో రూపంలో ఆదిదైవం–నిర్గుణ స్థితి ఐన సముద్రంలో కలిసే రోజు వస్తుంది.

చరాచరా సకల విశ్వంలో ఆ ఆదిదైవం తానే అన్నిటిగా బాసిస్తూ తనలోని మరోభాగాన్ని,కోణాన్ని చూసి తన సృష్టికి తానే మురిసిపోతుంటే ఇదంతా మాయ అని దీన్ని జయించాలి అనే వేగిరపు ప్రాసెస్ ఎందుకు? ప్రాసెస్ వేగిర పరిచిన (ధ్యానం చేసిన చేయకున్నా) అతి సహజంగా కాయ పండుగా మారే రోజు వస్తుంది.యురేనియంకు 450కోట్ల సంవత్సరాల్లో వస్తే,రేడియంకు 1600 సంవత్సరాల్లో వస్తుంది. ఆ టైం అన్నింటికి అది పదార్థమైనా,జీవమైన సహజంగా వస్తుంది.

సూర్యుని నుండి బయలుపడ్డ కిరణానికి ఒక పర్పస్ ఉన్నది.తన దైవం సూర్యుని వెచ్చదనాన్ని ప్రకాశాన్ని అది సౌర కుటుంబం అంచు ప్లూటో వరకు,ఇతర నక్షత్రాల వరకు తీసుకెళ్ళేపని అదిచేస్తుంది. సముద్రంనుండి బయటకు వచ్చిన ఒక నీటి బొట్టుకు ఒక పర్పస్ ఉన్నది.సకల జీవంలో అంతర్గతసారంగా అది మారాల్సి ఉన్నది.మామిడిపండులో ,గడ్డిపోచలో,గాలి ఆవిరిలో,ఇతర మొక్కల్లోఎన్నెన్నో జీవితాలను అది ఎత్తాల్సి ఉన్నది.ఇవన్ని ఒక్కో మనిషి జన్మ లాంటివే.మామిడిపండులో ఉన్న నీటిబొట్టు మనిషిపొట్టలోకి చేరుకోగానే అది మామిడిపండు జన్మ సంగతి మరిచిపోతుంది.మనిషిపొట్టలో ఉండేనీటిబొట్టు మరో జన్మ. మనిషి శరీరం నుండి బయటకు వచ్చి మరో మొక్కతొక్కతోలు దేంట్లో ఒక దాంట్లోకి చేరుకుంటే అక్కడ దానిది మరొక జన్మ. ఆనోటి బొట్టు ఆనందంగా ఒకసారి,మురికి కాలువలో ప్రవహించేప్పుడు దుంఖభరిత మైన జన్మలాంటిది మరోసారి అనుభవిస్తుంది.అది ధ్యానం చేసిన చేయకున్నా ఏదో ఒక రోజున అది చివర్లో సముద్రంలో కలుస్తుంది. ఆనీటిబొట్టు ధ్యానం చేస్తే,దానికి ఆత్మజ్ఞానం వస్తే తాను సముద్రంనుండి వచ్చాను తన ఉనికి మూలం,జన్మమూలం తెలుస్తుంది.సకల నీటిబిందువుల్లో ఉన్నది ఒకటే నీటిసారం అని అది గ్రహిస్తుంది.తామంతా ఒకే సమద్రం నుండి వచ్చామని తమ అంతిమ గమ్యం సముద్రం అని తెలుసు కుంటుంది.

ఈలా ధ్యానం చేసి ఆత్మజ్ఞానం పొందిన ఆ నీటిబిందువు ఇతర చుట్టుపక్కల ఉన్న ఇతర నీటి బిందువులను పట్టుకుని ఈ జీవితాలతో ఏంలాభం లేదు.అన్ని కష్టాలు,కన్నీళ్ళ భరితమే ఏదో కొన్ని జన్మల్లో మామిడిపండు,పనసపండు లాంటి అధ్భుత జన్మలు ప్రాప్తించవచ్చు కాని దోమలు ఈగలు వాలే మురికి గుంటల జీవితం లాంటిజీవితాలు కూడా ఎన్నో గడపాలి పదా చక్కగా, ధ్యానం చేసి ఆత్మ జ్ఞానంపొందుదా ం,మన మూల స్థానం అదిగో అక్కడ బహుదూరంగా ఉన్న సముద్రంలోకి వెళ్ళి కలుద్దాం అంటుంది.అలా ధ్యానం చేసి ఆత్మజ్ఞానం పొందిన నీటిబిందువులు సముద్రంలో కలుస్తాయి.అపారమైన జలరాశి.అంతా ఏకత్వం.ఒకే మహనీటిబొట్టు. విడిగా ఏ ఒక్క నీటిబొట్టు ఉనికి లేదు.ఆది దైవమైన నిర్గుణ దైవంలో కలిసిపోయాయి.

ఈ సముద్రం బుద్దుడు చేరుకున్న ఆరవతలం లాంటిదే..ఏ కన్నీళ్ళు బాధలు ఇకలేవు.అనంత

# సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని – ఎ.రవిందర్.

జలరాశిలో ఆనీటిబొట్టు కేవలం అలా కలిసిపోయి ఉంటుందంతే.కాని ఆ ఆరవతలం కూడా కొంతకాలాని కి బోర్ కొడుతుంది.ఏ ఆనందం , దుఃఖం ,జీవితానుభావాలు లేకుండా ఎంతకాలం ఇలా?ఇక్కడ ఏబాధలు లేని మాట నిజమే కాని చడిచప్పిడి , ఉప్పుకారం లేని జీవితం ఎంతకాలం అని ఇలా అనిపిస్తుం ది.మొక్కజొన్న పొత్తులో,ఆపిల్ పండులో నీటిబిందువుగా ఉన్నప్పటి ఆజీవితం,ఆజీవితంలోని అనుభవాలు ఎంత బాగుండేవి,తిరిగి అక్కడికే వెళితేనే బాగుంటుంది.మహా అయితే అప్పుడప్పుడు జన్మలు మారేప్పుడు మురికి గుంటల్లో పడితే పడ్డాం , తిరిగి వెళ్దాం పదా అక్కడికే..... ఆ ఆలోచన వచ్చిన నీటిబొట్లకు వాటికి నిర్ణీత సమయం వస్తుంది.తనలో ఎక్కువ అయిన జలరాశికి బయట ఏర్పడ్డ వేడి వాతవరణానికి తనలో ఉన్న కోట్లాది నీటిబిందువులను ఆవిరిగా బయటకు పంపాల్సిన ఆవశ్యక స్థితి ఆది నిర్గుణదైవ సముద్రానికి ఏర్పడుతుంది.అతి సహజమైన చర్య ..బయట ఏర్పడ్డ వాతవరణ అనులోమానుపాతంలో సముద్రజలం–నీటిబిందువులు ఆవిరై భూమిమీదకు వెళ్ళి వర్షంగా కురిసి తిరిగి కొత్త జన్మ ఎత్తుతాయి.

వాటిలో కొన్ని సీనియర్ మాష్టర్స్–నీటిబిందువులు ఈ కొత్త జన్మలను ఎత్తుతు ఓ సపోట పండులో చేరి మరింతగా ధ్యానం చేస్తాయి.ఆ సపోటా పండులోని నీటిబొట్టు అంతక్రితం జన్మలో ఆ పక్కమామిడి చెట్టులోని మామిడిపండు జన్మఎత్తిందే.ఆదే ఈసారి సపోటపండులోని నీటిబొట్టుగా జన్మ ఎత్తింది.

సపోటపండు నీటిబొట్టు కొద్దికాలం ధ్యానం చేయగానే అది సీనియర్ మాష్టర్ కాబట్టి దానికి తన జన్మలన్ని గుర్తుకు వచ్చాయి.తాను సముద్రం నుండి అంత క్రితం జన్మల్లో ఎప్పుడు సముద్రంనుండి బయలు దేరింది ఎయే జన్మలు ఎత్తింది అన్ని దాని స్పురణకు వస్తాయి.అది తిరిగి ఈ జన్మలో కూడా చాలా తొందరగా ఎన్‌లైటెన్‌మెంట్ పొందుతుంది.సముద్రంలో ఉన్నప్పుడు తెగ బోరుగా ఫీలయ్యి మాత్రమే తాను ఇక్కడికి వచ్చాననే సంగతి ఎందుకోగాని పక్కన పెడుతుంది.

ఇక ఆ సపోట నీటిబొట్టు తన చుట్టు పక్కల నానా రుపాల్లో ఉన్న నీటిబొట్లకు ధ్యానం గురించి చెప్పడం మొదలుపెడుతుంది.ఈ కష్టాల పరంపర జీవితం కొనసాగించేబదులు ధ్యానం చేసి దీన్నే ఆఖరు జన్మగా చేసుకుని కష్టాలే లేని అనంత దైవపు సాగరంలో కలిసిపోదామని చెపుతుంది.దాని మాటలను తొం బై శాతం ఇతర నీటి బొట్లు వినవు,వాటి జీవిత కార్యక్రమాల్లో అవి మునిగితేలుతుంటాయి.చక్కటి ఈ జీవి తం ఆనందాలు వదిలిపెట్టి ఏంటీ నైరాశ్యపు తత్వబోధలు అనుకుంటాయి. ఈలోపు కొన్ని వృద్ధాత్మ నీటిబొట్లు ,గత జన్మల్లో దాదాపు సముద్రం అంచుల వరకు వెళ్ళి మార్గమద్యంలోనే అవీరైన మరోపది శాతం నీటిబొట్లు వాటికి అప్పటికే అన్ని జీవితాల మీద విసుగు వచ్చి ఉంటుంది కాబట్టి, ఈ సపోట బొట్టు మాటలను విని ధ్యానం మొదలుపెడుతాయి.వాటిలో సీరియస్‌గా ధ్యానం చేసిన కొన్ని నీటిబొట్లు ఆత్మజ్ఞానం–నీటిజ్ఞానం పొంది,ఆపండులో ఉన్న నీటిబొట్టు జీవితం చాలించాక ఆవిరై సరాసరిన వెళ్ళి సముద్రంలో కలుస్తాయి.ఈ సపోట బొట్టుకు ఎంత ఆనందమో తాను ఎంత మందికి నీటిజ్ఞానం అందించాను,ఎన్ని నీటిబొట్లు ఈ జ్ఞానాన్ని పొంది సముద్రం చేరుకున్నాయి అని.

కాని సపోట బొట్టు స్వతాహగా విముక్తబొట్టాత్మ కాబట్టి అది ఆత్మజ్ఞానం పొందాక కూడా దానికి ఒక సందేహం వస్తుంది. తన బొట్టు జ్ఞానం ప్రకారం తాను ఎక్కడినుండి వచ్చానో,ఎక్కడికి వెళ్ళి కలుస్తానో వరకు క్లియర్‌గా దానికి తెలుసు.కాని అసలు ఈ సముద్రం ఎక్కడినుండి వచ్చింది.దానికి మూలమేంటి , దాని అధ్యంతాలు తెలుసుకువాలనే తీవ్రవాంచ దానిలో రెకెత్తుతుంది.గతంతో సముద్రంలో కలగలిసి ఉన్న

ప్పుటికి అప్పుడప్పుడు అలలుగా తీరానికి వచ్చినప్పుడు తాత్కాలిక నీటిబొట్టుగా కొద్దిటైం గడిపినప్పుడు ఇదే డౌట్ వస్తే తన పక్కనున్న నీటిబొట్టు ఇలాంటి బ్రహ్మజ్ఞానం డౌట్స్ ఇక్కడ తీరవు కావలంటే మళ్ళీ భూమి మీద జీవితానికి వెళ్ళు, ఏ కాయో పండో జీవితంలో చేరినప్పుడు తిరిగి తపస్సు చేయి,నీకు అక్కడే సమాధానం దొరకుతుంది ఒక్క తన్ను తన్ని తనను తీరానికి నెట్టివేసినట్లు గుర్తు.సముద్రతీరంలో జీవితం గడిపే అవకాశం లేక తిరిగి ఆవిరై వచ్చి ఈ సపోటాలో చేరింది. ఆ జ్ఞాపకం లీలగా గుర్తుకు అది తిరిగి తపస్సు మొదలుపెడుతుంది.

తన జీవితకాలం పాటు తపస్సు చేసాక తన బాడిలో మార్పు క్లియర్‌గా దానికి తెలియవస్తుంది.తాను నీటిబొట్టుగా పండులోని గుజ్జుగా ఇప్పటివరకు జీవితాలను ఎత్తిందికాని,ఈసారి పండులోని గింజలోని బొట్టుగా తాను చేరింది.గుజ్జు–గింజ..రెండు వేర్వేరు.మొదటిది మరొకరికి అహారమయ్యేది,రెండోది మరో సంపూర్ణ జీవితాన్ని నిబిడీకృతం చేసుకున్న విత్తనం.

అడవిలో దూరంగా ఉన్న సపోటా చెట్టుకావడంతో దానికి పెద్దగా మనుషులనుండి,మేకలు,కొతుల నుండి బెడదలేక చాల కాలం పండుగా మగ్గి నేలకు రాలే వరకు అలాగే ఆ పండు ఉండిపోయింది.పండు నెలకు పడి కొద్దిరోజులకు కృషించింది.గింజలో ఉన్న ఆనీటిబొట్టుకు గడ్డాలు,జుట్టుపెరిగిపోయాయి.పండులోని గుజ్జు ఎండిపోయి మాయమైంది.గింజ ఒక్కటే మిగిలింది.అప్పుడు గింజలోని బొట్టుకు బ్రహ్మజ్ఞానం ఏర్పడింది.గుజ్జుజీవితం. గింజ పునఃసృష్టి కల శక్తి మయం.కాని ఆ శక్తి ఒక్కటే సరిపోదు ,ఇతర పంచబూతాలు సమపాళ్ళలో ఉన్నప్పుడే అది తిరిగి మొక్కై పునః సృష్టి చేయగలదని.పంచబూతాల విషయం తెలియడంతో పాటు ఆ నీటిబొట్టుకు అంతకు మించి సముద్ర ఉత్పన్న విషయ రహస్యం కూడా తెలుసుకుంది.కాని తాను తెలుసుకున్న బ్రహ్మ జ్ఞానానికి ఆనంద పడాలో,దుఖ్ఖ పడాలో అర్థంకాలేదు దానికి.ఆ నీటిబొట్టు తాను అప్పటివరకు కేవలం ద్రవరాశిని మాత్రమే అనుకుంది.తన దైవం ఆది ద్రవరూపంలోని సముద్రమే అనుకుంది. బ్రహ్మజ్ఞానం పొందిన సపోటబొట్టు మరింతగా తపస్సు చేసింది.దానికి పరకాయ ప్రవేశ విధ్యలు కూడా వచ్చాయి.దాంతో ఆది వాయువులోకి,అగ్నిలోకి కూడా వెళ్ళగలిగే అర్హత వచ్చింది.కాని మరో దైవపు మానసపుత్రికలైన ఆగ్ని ,వాయవులు ఈసపోట బొట్టుకు అంత సులభంగా తమలోకి ప్రవేశాన్ని ఇవ్వలేదు.తమలోకి పరకాయ ప్రవేశాన్ని చేయాలంటే పాటించి తీరాల్సిన ఒక ఖచ్చితమైన నిబందనను అవి విధించాయి.అప్పుడు కాని దాని బ్రహ్మజ్ఞానం పరిపూర్ణం కాదు.దాంతో తప్పని సరి పరిస్థితిల్లో ఆనిబంధనకు అది ఒప్పుకుంది.దాంతో అది అగ్ని,వాయువుల్లోకి పరకాయ ప్రవేశం చేసింది.

దాంతో దానికి తెలిసిన బ్రహ్మజ్ఞానం దాన్ని ఉక్కిరి బిక్కిరి చేసింది.తన ఆది దైవపు ఉనికే అబద్ధం అని అది తెలుసుకుంది. భూగోళం చుట్టుముట్టి మొత్త భూమి ఉపరితలంలో మూడింటి రెండు వంతులు కల ఆ ద్రవరాశి మూలమే అబద్ధం అది తెలుసుకుంది.అంత పెద్ద ఆ ద్రవరూప జలరాశి కేవలం ఆక్సిజన్, హైడ్రోజన్ అనే రెండు వాయురూప అణువుల కలయికే ఆ సముద్రం తప్ప , విడిగా తన దైవం జలరూప ద్రవరాశి కాదని అది తెలుసుకుంది. తాను ఇంతకాలం నమ్మూతూ వచ్చిన ద్రవరూప జీవితం ఉనికే తప్పని , తన ఆదిదైవం ఐన సముద్రం వాస్తవ పుట్టుక రెండు వాయువుల సమ్మేళనం అని అది తెలుసుకుంది.

అదే హైడ్రోజన్ సూర్యునిలో హీలియం వాయువుగా మారుతు తాను అనుక్షణం కోల్పోతున్న శక్తిని అగ్నిగా,ప్రకాశంగా వెలువరుస్తున్నాడు అని కూడా తెలుసుకుంది. ఒక అణువు ఇతర అణువుగా మారడం

ద్వారా లేదు ఇతర సంయుక్త అణువుల మారడం ద్వార వాయువుగా,ద్రవంగా,అగ్నిగా,పదార్థంగా,పంచబూతాలుగా అన్ని ఇతర పదార్థాలుగా మారుతుందని తెలుసుకుంది.

ఆత్మజ్ఞానిగా ఉన్నంత కాలం తాను జలద్రవరాశి , అనంత జలరాశి ఒకటే అనే భావన నుండి బయటపడి పంచబూతాలు గాలి,అగ్ని,నీరు,ఆకాశం,భూమి అంతా ఒక్కటే అని తెలుసుకుంది.
సృష్టి లోని అన్ని అణువుల ప్రాథమిక మూలకణం ఒక్కటే అని తెలుసుకుంది.భూమి మీద వాతవరణం, అవసరం జలరూపంగా వర్షించే అవసరాన్ని ఏర్పరిచినట్లు అసలు భూమిమీదకు సముద్రం ఎలా వచ్చిందో తన ఆధిదైవం ఏలా ఏర్పడిందో దానికి తెలిసివచ్చింది.సూర్యునికి తగు నిష్పత్తిలో కాంతి,వేడిని అందుకునే దూరంగా ఉండే గ్రహం,హైడ్రోజన్,ఆక్సిజన్‌లాంటి వాయవులును బందించగలిగి ఉంచగలిగే తగు బరువు, గురత్వాకర్షణ బలం,శక్తి ఉంటే చాలు, అత్యంత సహజంగా తన ఆధిదైవం అక్కడ రూపుదిద్దుకుంటుందని దానికి అర్థమైంది.

దాంతో పాటే భూమిమీద,సౌరకుటుంబంలో , సకల విశ్వంలో ,ఇతర విశ్వాలలో ప్రతీధి అనులోమ ,విలోమానుపాతంలో క్రమం తప్పని చర్య ప్రకారమే జరగుతున్నాయని దానికి అర్థమైంది.భూమిమీద ఎలాగైతే వర్షించాల్సిన అవశ్యకత సముద్రానికి ఏర్పడుతున్నట్లే,నక్షత్రాలకు వేడి,ప్రకాశం,తదితర ఎన్నో శక్తులను వెలువరించాల్సిన అవసరం,అలాగే బ్లాక్‌హోల్స్‌కి విశ్వ సంకోచ వ్యాకోచాలను బ్యాలెన్స్‌గా ఉంచాల్సిన పరిస్థితి,సకల విశ్వాల్లోని జీవజాలం కొనసాగేందుకు అనంత ప్రాణశక్తి ,కాస్మిక్ ఎనర్జిని వివిద రూపాల్లో అందించే ఏర్పాట్లు,అన్ని క్రమం తప్పకుండా కొనసాగుతున్నాయని దానికి అనుభవమయ్యింది.

భూమిమీద సముద్రంలో నీటిబొట్టుగా, ఆవిరిగా,భూమిమీద సకల అనుభవాలను పొంది తిరిగి సముద్రంలోనే కలిసినట్లుగా, ఈ సకల చరాచర విశ్వం,అన్ని విశ్వాలు,ప్రాణులు,వెలుతురు,చీకటి,పంచబూతాలతో సహా,హైడ్రోజన్‌నుండి మొదలుకుని సకల అణువులు,అసలు ఆకారమే లేని సింగుల్యారిటిలోకి నిర్గుణ బ్రహ్మ స్థితిలోకి చేరుకుంటున్నాయని,ఆ నిర్గుణ బ్రహ్మకు తిరిగి అనంత కాలం బోర్ కొట్టగానే తిరిగి సకల చరచరా విశ్వాలుగా ,జీవితాలుగా వెల్లివిరిస్తుందని అది తెలుసుకుంది.

ఇలా బ్రహ్మజ్ఞానం పొందిన సపోట నీటిబొట్టుకు ఇకనుండి తాను తప్పని సరిగా ఆచరించాల్సిన నిబందన కూడా అంతే బాగా గుర్తుకు వచ్చింది. బొట్టు బ్రహ్మజ్ఞాని అనే కొత్తహొదాతో సకల భూప్రపంచంలోని ప్రాంతాలకు మేఘాలను సక్రమంగా పంపించాలి.వర్షాలు సమయానికి కురిపించాలి.భూవాతవరణంలోకి మార్పులకు అనుగుణంగా కొన్ని ప్రాంతాలకు అసలే మేఘాలను పంపించకూడదు.11ఏళ్ళకు ఓసారి సూర్యునిలో వచ్చే మార్పులకు , భూతాపానికి అనుగుణంగా,అలాగే విశ్వంనుండి వచ్చే ఎన్నో ఇతర పరిస్థితులకు అనుగుణంగా వేలకొద్ది అల్గారిథమ్స్ ఉపయోగించి వర్షాలు కురిసేలా చేయాలి.తనకు సపోట బొట్టుబ్రహ్మజ్ఞానిగా ఈ వర్షపు భాద్యత రాకముందు ఆ పదవి ఇంతకు రావిచెట్టుబొట్టు బ్రహ్మజ్ఞాని చేసాదట.తనకు బ్రహ్మజ్ఞానం ఇవ్వగానే చెరకుగడ బ్రహ్మజ్ఞాని విశ్రాంతి తీసుకుని చక్కగా ఎక్కడికో వెళ్ళిపోయిందట.తనలాగే బ్రహ్మజ్ఞానం కోసం తహతహలాడే ఇతర బొట్టులు ఏడాదికో,పదేండ్లకో ఎవరో ఒకరకు వస్తూనేఉంటారట.అలాంటి బ్రహ్మజ్ఞానులు వచ్చేవరకు తన భాధ్యతలనుండి ఏమాత్రం ఏమరుపాటు లేకుండాసక్రమంగా తన డ్యూటి చేయాల్సిందేనట.

ఆ సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని ఆరోజునుండి క్రమం తప్పకుండా ఇక తన డ్యూటి చేయడం మొదలుపెట్టింది. ఎన్నెన్నో మేఘాలకు మార్గదర్శనం చేస్తూ ఏయో ప్రాంతాలకు ఎంత నీటితో వెళ్ళాలి ,

# సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని – ఎ.రవిందర్.

ఎంత వర్షం కురవాలో లెక్క చెప్పి,ఆప్రకారం పనులు జరిపించసాగింది.కాని అది చార్జి తీసుకున్న వారం రోజులకే దానికో సమస్య ఎదురైంది. కొన్ని మేఘాల గుంపు హైదరాబాదు సమీపంలో రామోజిఫిలింసిటి మీద కురువకుండా పక్కనవెళ్ళి వర్షంగా కురవసాగాయి.గైడ్ మేఘాలు వచ్చి సపోటబొట్టు బ్రహ్మజ్ఞానికి కంప్లేంటు చేసాయి.కొన్ని మేఘాలు ఇలా చేస్తున్నాయని. సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని విషయం తెలుసుకుందా మని రామోజిఫిలింసిటిని దాటేసిన మేఘాలను పట్టుకుని అడిగింది ఏంటి సమస్య అని? అవి నిరసన ప్రకటిస్తూ ఈయన సినిమాలు తీసే పెద్దమనిషి ఇంత పెద్ద ఫిలింసిటి కట్టుకున్నాక సినిమాలు తీయడం మానేసి ఫిలింసిటిని షూటింగ్‌లకు అద్దెలకు ఇస్తూన్నాడు,టూరిస్ట్ స్పాట్‌గా మార్చాడు,అందుకే ఇక్కడ కురవ లేదు అని చెప్పాయి.

సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని ఆమేఘాలకు నచ్చచెప్పి రామోజిఫిలింసిటికి వాటిని తిరిగి తీసుకెళ్ళింది. రామోజిరావు ఫిలింసిటిలో ప్రశాంతమైన తన నివాసంలో కూర్చుని ఒక పుస్తకం చదువుకుంటున్నాడు. హెన్రిఫోర్డ్ జీవిత కథ అది.కార్ల కంపెని ఓనర్ హెన్రిఫోర్డ్ తన జీవితం ఆత్మకథగా చెపుతున్నాడు.ఆపుస్తకం చివరిపేజిల్లో ఉన్న చాప్టరును సపోట బొట్టు బ్రహ్మజ్ఞాని నీటిఆవిరిగా అదృష్య రూపంలో ఉండి చదివింది. హెన్రిఫోర్డ్“నా జీవితం అంతా ఈ కార్ల కంపెనిల పోటీదారులను తట్టుకుంటూ ఎదురొడ్డడంతోనే సరిపోయింది.బయటికి కనిపించే కోటీశ్వరుడు,కార్లకంపెని ఓనర్ అనే పేరు వెనుకాల ఉన్న సమస్యలు బయటి జనానికి తెలియవు.హిందువులు నమ్మే పునర్జన్మ ఉందో లేదో నాకు తెలియదు కాని నాకు పునర్జన్మ అంటు ఉంటే గింటే మాత్రం నా ఫోర్డ్ కార్ల కంపెనిలో కార్మికున్ని అయి పుట్టాలనిఉంది.ఎందుకుంటే నా ఫ్యాక్టరిలో కార్మికుడు తన భార్య పిల్లలతో అనుభవించే అనందాన్ని కూడా తాను అనుభవించలేకపోయాను’

ఆ వాఖ్యాలను చదివిన రామోజిరావు పుస్తకం మడిచి దీర్ఘంగా నిట్టూర్పు విడిచాడు. “సినిమా తీయాలి అనే అందమైన ఊహ ఉన్నంత వరకే అది అధ్భుత జీవితంగా ఉంటుంది,దాంట్లో డీప్‌గా వెళ్ళి నాలా ఏకంగా ఫిలింసిటి కట్టుకున్నాక , అసలు సినిమా తీయాలనే ఉత్సాహమే పోతుంది” నా ఫీలిం గ్ నీకు అర్థం అవుతుందా అనుకుంటూ పక్కనే నాలుగు అడుగులు నడిచి ఒక గులాభి మొక్కలోని గులా భిపూవు సువాసనను పీల్చి తన ఫిలింసిటి వంక చూడసాగాడు. సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని ఆ కురవని మేఘాలకు రెండు మొట్టికాయలు వేసి ఇప్పుడు అర్థం అయ్యిందా ఆయన ఎందుకు సినిమాలు తీయడంలేదో అన్నది.తప్పు అర్థమైనట్లుగా ఆ మేఘాలు తలవంచుకున్నాయి.

ఈలోగ గులాభిమొక్కలోని నీటిబొట్టు ఈ కురవని మేఘాలను చూసి కుతుహలంగా మొన్న మీరు ఇక్కడ వర్షం కురవకుండానే పోయారు కదక్కా,ఏంటి మళ్ళి ఇటువైపు వచ్చారు అని అడిగింది.మేఘాలు సమాధానం చెపుతూ ఒకపొరపాటు చేసాం, దాన్ని సరిదిద్దుకుందామని ఇటువైపు తిరిగివచ్చాం అని అన్నా యి. ఇంతలో గులాబి నీటిబొట్టు సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని వేపు ఏగాదిగా చూస్తూ ఇంతకు ఈయన ఎవరు కొత్త గైడా అని అడిగింది.మేఘాలు ఉష్ ఉష్ అంటూ సైగలతోనే గులాబి బొట్టును వారించాయి.గులాభి బొట్టు వినిపించుకోలేదు.మళ్ళీ అదే ప్రశ్న అడిగింది.అవి వణికిపోతూ అప్పుడు చెప్పాయి, సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని తమందరి నాయకుడు అని అతని కనుసన్నల ప్రకారమే ఈ భూగళమంతా వర్షం కురవాలి అనే విషయాన్ని. సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని ఎవరో అర్థమై గులాభి బొట్టు గజ గజ వణికిపోయంది.

సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని గులాభి బొట్టుకు ధైర్యం చెప్పింది.చివరకు మేఘాలతో “నాయకుడు మారి నప్పుడు ఆ విషయం ప్రజలకు తెలియకుంటే ఇలాంటి పరిస్థితే వస్తుంది.ఈ సపోట బొట్టు బ్రహ్మజ్ఞానిగా ఆ

ర్డర్ వేసి చెపుతున్నా.ఇక్కడే ఉంటాను,నాలుగు గంటల్లో 15 సెంటీమీటర్ల వర్షం హైదరాబాదు మీద కురవండి , ఇది నా ఆజ్ఞ.నా అధికారిన్ని అందరికి తెలియచేయండి ” అన్నది .కురవని మేఘాలు గజా గజా వణికిపోయాయి.అంతే రెండు గంటల్లో ఆకాశంలో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడ్డాయి. మరో రెండుగంటల్లో ఆకాశం చిల్లు పడిందా అన్నట్లు హైదరాబాదు మీద వర్షం కురిసింది.

సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని అధికారానికి,శక్తికి అబ్బుర పడి చూసిన గులాభిపువ్వు నీటిబొట్టు...

“దేవదేవ మిమ్మల్ని మీ విశ్వరుపాన్ని ,మీ శక్తి యుక్తులను చూస్తూంటే నాకు నోట మాటరావడం లేదు.మీ గురించి వినడమే తప్ప ఇంతవరకు చూసింది లేదు.ఏనాటికైన మిమ్మల్ని చూసే రోజు వస్తుందనుకోలేదు.నా జన్మ తరించిపోయింది.మీ నీవాసంలో మీ పాదల చెంత ఉండాలంటే ఏంచేయాలి స్వామి ఆజ్ఞ ఇవ్వండి ” అని వేడుకుంది.

గులాభి బొట్టు మీద ఒక మొట్టికాయను సపోటబొట్టు వేసి...

“గులాభిపువ్వులో చక్కగా దూరి జీవితాన్ని అనుభవిస్తున్న నీకు జీవితం అనందం విలువ తెలియచెప్పడం కోసమే ఈవర్షం.నా అధికారం చూసి అసూయ పడ్డావో నిలబడి తన ఫిలింసిటి చూస్తున్న ఆయనకు , పుస్తకం రాసిన హెన్రిఫోర్డ్‌కు, నిలబడి వర్షం కురిపిస్తున్న నాకు మద్యన ఎలాంటి తేడా లేదు.అందరిది ఒకే బాట.ఈ బాటనీకు ఇప్పుడే అర్థంకాదు.గులాభిపువ్వులో నువ్వు ఉండేది వారం రోజులే అయినా,దాన్ని పరిపూర్ణంగా ఆనందించు.జీవితం ఇక్కడే అయిపోలేదు,నీకెన్నో ముందు ముందు జన్మలు ఉన్నాయి.పూవులో ఉండినువ్వు ఆస్వాదిస్తున్న జీవితం యొక్క ఆనందం విలువ నీకు తెలియదు.నేను అధికారంతో కురిపించిన వర్షాన్నే చూసావు కాని దీన్ని బ్యాలెన్స్ చేయడానికి వేరే ప్రాంతాలలో వర్షం డ్రాప్ చేయడానికి ఎన్ని తలనొప్పులు పడాలో ఏంటో నాకు తెలుసు.నా నివాసంలో భాధ్యతలే ఉంటాయి,ఈయనగారిలా” అని రామోజిరావును చూపించింది.

సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని చెప్పింది సగం అర్థమై అర్థంకాకుండా గులాభి పువ్వుకు మరింత సజీవ సువాసను అందిస్తూ గులాబిబొట్టు ఒదిగిపోయి తలూపింది.గులాభిపువ్వు వెదజల్లిన పరిమళానికి ఆప్రదేశం అంతా గుభాలించిపోయింది.దాని సువాసనను కొద్దిసేసే ఆఘ్రానించి అక్కడినుండి కదిలి రామోజిరావు తన ఫిలింసిటి బడ్జెట్ లెక్కల బుక్ తీసి లెక్కలు వేయసాగాడు.సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని భూమి చుట్టూ తిరుగుతూ వర్షాభావ పరిస్థితులను లెక్క వేయసాగింది.

ఒక దగ్గర హిమాలయ పర్వత ప్రాంత సానువుల్లో సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని తిరుగుతుంటే ఒక మంచు కొండ మీద తపస్సు చేస్తున్న రావిచెట్టుబొట్టు బ్రహ్మజ్ఞాని కనపడింది.ఇద్దరు ఎదురెదురుగా కనపడగానే వాటి బ్రహ్మజ్ఞానంతో ఒకరికొకరు వారెవరో తెలుసుకున్నాయి.భూమి కొత్త భాధ్యతలను బాగా నిర్వరిస్తున్నావని రావిచెట్టుబొట్టు బ్రహ్మజ్ఞాని సపోటబొట్టు బ్రహ్మజ్ఞానిని మెచ్చుకుండి.ఇంతకు మీరు మళ్ళి ఎందుకు తపస్సు చేస్తున్నారని సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని అడిగింది.

అప్పుడా రావిచెట్టుబొట్టు బ్రహ్మజ్ఞాని “ ఈ ఆధి నిర్గుణదైవం ఎక్కడినుండి వచ్చాడు?ఆయన్ను కూడా ఎవరైన పుట్టించారా? లేక ఆయన స్వయంభువుడా?సృష్టిలో సృష్టికర్తలేకుండా స్వయంభువత్వం ఎలా సాధ్యపడుతుంది.కాబటి మన ఆదిదైవంఆ నిర్గుణ దైవాన్ని కూడా ఎవరో ఒకరు సృష్టించి ఉండాలి,ఈ నిర్గుణ ఆదిదైవాన్ని సృషించిన ఆ సృష్టికర్త ఎవరు అనేది తెలుసుకోవాలి అని నేను తపస్సు చేస్తున్నాను.” అన్నది.

ఆమాటలు పూర్తికాకముందే అక్కడినుండి సపోటబొట్టు బ్రహ్మజ్ఞాని పారిపోతూ చెప్పింది.“ఒక్కసారి తెలిసో తెలియక ఈ జ్ఞానంలో వేలుపెట్టినందుకే ఇన్ని బాధ్యతలు నెత్తిన పడ్డాయి.వీటితోనే సతమతమవుతు చచ్చిపోతున్నాను.నీవు ఆ సృష్టికర్త ఎవరు అనేది తెలుసుకుంటావో లేదో కాని నేను తెలుసుకున్న అంతిమ బ్రహ్మజ్ఞానం చెపుతున్నా విను....

“జీవితానికి జీవించడం తప్ప మరే అర్థం పరమార్ధం లేదు.సృష్టికర్తనుండి వచ్చాంకాబట్టి నిత్యనూతనంగా మనమేం కొత్తగా సృష్టిస్తున్నాం,దానిని ఎలా ప్రతిక్షణం ఆస్వాదిస్తున్నాం అనేదే తప్ప ఈజీవితానికి మరే అర్థం పరమార్థంలేవు మనం సముద్ర అలలుగా ఒడ్డుకు వచ్చినప్పటి జీవితాన్ని మర్చిపోయావా, మన అలల జీవితానికి ఏ అర్థం పర్థం ఉన్నది.లయ బద్దంగా కదిలి ఒక అంద మైన రూపాన్ని,లయను,హొరును సృష్టించడం తప్ప,జీవితం కూడా అంతే”.